# బిఎస్పీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన ఆర్ఎస్ ప్రవీణ్



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 05 మనం న్యూస్ః** జిల్లాలో నూతన బహుజన్‌సమాజ్ పార్టీ(బిఎస్పీ) కార్యాలయాన్ని గురువారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార్, సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్ 13వ కౌన్సిలర్ వట్టె రేణుక యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... రాబోయే ఎన్నికల్లో దొరల పాలనను అంతమొందించి బహుజనుల రాజ్యాన్ని స్థాపిస్తామని, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన నాయకులే రాజ్యాధినేతలుగా పాలన సాగిస్తారని, ఇక బానిస బ్రతుకులు రాష్ట్రంలో నశిస్తాయని అన్నారు. బాంచన్‌దొర అనటం ఇక జరగదని 90 శాతం ఉన్న బహుజనులే శాసనాలు చేస్తారని అన్నారు. రాక్షస పాలన పోయేకాలం దగ్గరలోనే ఉందన్నారు. జిల్లా కేంద్రంలోని జనగాం క్రాస్ రోడ్డు నుండి విద్యానగర్‌లోని పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుడిగె మల్లేష్, చాంద్‌పాష, స్టాలిన్, కుంభం వెంకన్న, వల్లాల సైదులు, మామిడి ఉదయ్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.




# మనం
## నల్లగొండ
### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 6 | అక్టోబర్ | 2023 | పేజీలు : 8


# వైద్యానికి ప్రభుత్వం అధిక చొరువ తీసుకుంటుంది:మంత్రి

**సూర్యాపేట అక్టోబర్ 05 మనం ప్రతినిధిః** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సర్వజన వైద్యశాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఉమ్మడి రాష్ట్రంలో పేదలు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాలంటే భయపడేవారని, రాష్ట్రం సిద్ధించిన తర్వాత సిఎం కేసిఆర్ కార్పోరేట్‌ను తలదన్నెలా ప్రభుత్వ వైద్యశాలలను తీర్చిదిద్దుతున్నారని, గ్రామ స్థాయి నుండి పట్టణ, నగరాలలో ప్రజలకు నిత్యం డాక్టర్లు అందుబాటులో ఉంటు మెరుగైన చికిత్సను అందిస్తున్నారని పేర్కొన్నారు. రూ. కోట్లు ఖర్చు చేసి ఆసుపత్రిలో అత్యధునిక పరికరాలతో ప్రజల ఆరోగ్యంపట్ల శ్రద్ధ తీసుకుంటున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. గత పాలకుల హయంలో ప్రభుత్వ ఆసుపత్రులు ఏలా ఉండేవో అందరికి తెలుసునని, ఏ నాయకుడు వాటి బాగోగులను ఏనాడు పట్టించుకోలేదన్నారు. రానున్న రోజుల్లో సూర్యాపేటలో అన్ని హంగులతో వైద్యం రూపురేఖలు మారుతాయన్నారు. సర్వజన వైద్యశాలకు రూ. 190 కోట్లతో నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శారద, జనరల్ ఆసుపత్రి సుపరిండెంట్ మురళీధర్‌రెడ్డి, కౌన్సిలర్ చిరువేళ్ల లక్ష్మీకాంతమ్మ, డాక్టర్లు, తదితరులుపాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల్లో భాగంగా పెరిక, ముదిరాజ్, మాల, వైశ్య, గౌడ కులాలకు సంబంధించిన ఆత్మగౌరవ భవనాలకు శంకుస్థాపన చేశారు.

**ఆలయ రాజగోపురం నిర్మాణానికి రూ. 50 లక్షలు కేటాయింపు**




దురాజ్‌పల్లిలో యాదవుల ఆరాధ్య దైవం లింగమంతుల స్వామి ఆలయ గోపురానికి రూ. 50 లక్షలను కేటాయిస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రకటించారు.

# ఆత్యాధునిక వసతులతో మహప్రస్థాన సేవలు

... అంతిమ ప్రస్థాన రుసుము రూ. 6 వేలు .. నేటి నుండి ప్రారంభం కానున్న కార్యకలాపాలు ...కాటి కాపర్లతో సమావేశమయిన మంత్రి జగదీష్‌రెడ్డి



**సూర్యాపేట అక్టోబర్ 05 మనం న్యూస్ః** సూర్యాపేట జిల్లా కేంద్రంలో నేటి నుండి మహప్రస్థాన సేవలు ప్రారంభం కానున్నాయని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం మహప్రస్థాన ప్రాంగనాన్ని పరిశీలించి కాటి కాపర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఆత్యాధునిక సకల సౌకర్యాలతో రూ. 4.20 కోట్లతో ఆధునికరించిన మహప్రస్థాన సేవలకు సిద్ధంగా ఉందని అన్నారు. అత్యక్రియ రూసుమును రూ. 6 వేలుగా నిర్ణయించడం జరిగిందని, గతంలో ఈ ప్రాంతంలో సౌకర్యాల లేమితో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, అత్యక్రియలు నిర్వహించాలంటే జేబులు గుల్ల అయ్యేవని తెలిపారు. ఒకే రుసుముతో అందరికి సమానంగా సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలని అన్నారు. అద్దె ఇండ్లలో ఉండేవారికి ఇంట్లో ఎవరైన చనిపోతే ఎదుర్కోనే సమస్య వర్ణానాతీతమని, ఇంటి యజమానులు పార్థివ దేహాన్ని ఇంటి ముందు వుంచకూడదని చెప్పడం ఒక ఎత్తైతే, భౌతికకాయాన్ని ఎక్కడ ఉంచాలో తెలియక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కునేవారని, అటువంటి అభాగ్యుల కోసం మహప్రస్థానంలో మృతి చెందిన నాటి నుండి కర్మకాండ అయ్యేవరకు అన్ని కార్యక్రమాలు మహప్రస్థానంలో ఉండి జరిపించుకునే వీలుగా నిర్మాణాలకు శ్రీకారం చుట్టామని, అతితక్కువ ఫీజుతో పదిమంది కుటుంబ సభ్యులు ఉండే విధంగా రెండు కాటేజ్‌లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మంత్రి వెంట మున్సిపల్ ఛైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కౌన్సిలర్‌లు చింతలపాటి భరత్, బిఆర్ఎస్ నాయకులు గండూరి ప్రకాశ్, మద్ది శ్రీను, వల్దాస్ జానీ, నంద్యాల దయాకర్‌రెడ్డి, కమీషనర్ రామాంజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధి చూసి విపక్షాలకు వణుకు మొదలైంది



**పెన్‌పహాడ్, అక్టోబర్05(మనం న్యూస్)ః** తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చూసి విపక్ష నాయకులకు వణుకు మొదలైందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం పరిధిలోని చిదేళ్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వారు ఏర్పాటు చేసిన రూ. 9కోట్ల70లక్షల అంచనా విలువ గల 10వేలమెట్రిక్ టన్నుల గోదాము నిర్మాణముకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విప్లవాత్మక నిర్ణయాలతో రాష్ట్రంలో వ్యవసాయం సుబిక్షంగా మారిందని దేశంలో అన్ని రాష్ట్రల కంటే పంట ఉత్పత్తి సామర్థ్యం రాష్ట్రంలో భారీగా పెరిగిందన్నారు. తెలంగాణలోని గోడములకు జాతీయ స్థాయి గుర్తింపు దక్కడం గర్వకారణం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 60 సంవత్సరాల కాలం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అనంతరం గ్రామంలో సి.డి.పి నిధుల ద్వారా ఏర్పాటు చేసిన ప్రయాణికుల ప్రాంగణంను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నెమ్మది బిక్షం, సింగి విండో ఛైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, నాతల జానకిరాంరెడ్డి, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, వెన్న గోపిరెడ్డి, అమృతరెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, సూదిరెడ్డి సత్యనారాయణ, కీర్తి వెంకట్రావ్, చింత రాంబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాలకు ఆర్థిక చేయూతః ఎమ్మెల్యే గాదరి



**తిరుమలగిరి అక్టోబర్ 05 మనం న్యూస్ః** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ సబ్బండ వర్గాలకు ఆర్థిక చేయూత ఇస్తున్నాడని స్థానిక శాసనసభ్యుడు గాదరి కిషోర్‌కూమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో 200 మంది లబ్ధిదారులకు బిసి బంధు చెక్కులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....... వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఏకైక లక్ష్యంతో కేసిఆర్ దళిత బంధు, బిసి బంధు, మైనార్టీ బంధులను తీసుకుని వచ్చారని, అలాగే యాదవులకు గొర్రెలపంపిణితో సంక్షేమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దళితులు కనివిని ఎరుగని రీతిలో ఒక్కో కుటుంబానికి దళితబంధు కింద రూ. 10 లక్షలను కేటాయించి చరిత్ర సృష్టించిన ఘనుడు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావని కొనియడారు. ప్రభుత్వం ఆర్థికంగా కల్పించిన డబ్బులను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతను కల్పిస్తున్నారని, కేంద్ర విద్యార్థులు ఇతర దేశాలలో చదువుకోడానికి రూ. 20 లక్షల సహాయంతో పాటు ఇతర రాష్ట్రాలలో విద్యనభ్యసించే వారికి రూ. 2 లక్షలను ఇవ్వడానికి జిఓ కూడా విడుదల చేశారని వివరించారు. అన్ని ఆరోగ్య కేంద్రాలలో వైద్య సదుపాయాలు కల్పించి, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం ప్రభుత్వం అందజేస్తుందని, కేసిఆర్ కిట్లు, ఆడబిడ్డకు రూ. 13 వేలు, మగ బిడ్డకు రూ. 12 వేలను ప్రసూతి ఖర్చును అందజేస్తున్నారని పేర్కొన్నారు. రైతుబంధు ఎరానికి రూ. 10వేలు, రైతు బీమా రూ. 5 లక్షలు ఇస్తున్నామని, నాడు బీడుగా ఉన్న భూములు కాళేశ్వర జలాలతో పచ్చని పైరులతో కళకళలాడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 13 లక్షల మందికి షాదీ ముభారక్, కళ్యాణ లక్ష్మీ పథకం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కార్పోరేషన్ ప్రిన్సిపల్ సెక్రటరి బుర్ర వేంకటేశం, జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక, కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికూమార్, నాయకులు రజాక్, కొమ్మినేని స్రవంతి, స్నేహలత, కమీషనర్ దండు శ్రీను, ఎమ్మార్వో రమణారెడ్డి, ఎంపిడిఓ ఉమేష్‌చారి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, పిఎసిఎస్ చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# జీతెలుగులో తెలుగు మీడియం, జాబిల్లి కోసం ఆకాశమల్లే

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 05 మనం న్యూస్ః** రెండు తెలుగు రాష్ట్రాలు ఎంతో ఆదరించి, అభిమానించే జీతెలుగు టెలివిజన్‌లో ఈ నెల 8న తెలుగు బాషపై ఎటువంటి అవగాహనలేని 8 మంది విదేశీ పోటీ దారుల కు తెలుగు భాషను బోధించే కార్యక్రమం ప్రారంభం కానుందని, ఈ నెల 9 నుండి పుట్టుకతోనే కష్టాలపాలైన ఓ యువరాణి కథతో ఓ ధరావాహిక ప్రారంభం కానున్నట్లు జీ తెలుగు గురువారం ఒక ప్రకటనలోతెలిపింది. ఈ సందర్భంగా భాలివుడ్ నటి సన్నిలియోన్ చే గ్రాండ్‌గా ప్రారంభం కానున్న తెలుగు మీడియం ఐ స్కూల్ అక్టోబర్8 ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రారంభం అవుతుందని, ప్రతి ఆదివారం ప్రసారం అయ్యే ఈ షోకు యాంకర్లుగా రవి, పండులు, బాబాయి, అబ్బాయిలుగా ఎంట్రీ ఇవ్వబోతున్నారని తెలిపారు. అక్టోబర్ 9 నుండి సోమవారం మధ్యాహ్నం 2 గం.లకు జాబిల్లి కోసం ఆకాశమల్లె అనే నూతన దరావాహిక ప్రారంభం అవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ దరావాహిక ప్రతి సోమవారం నుండి శనివారం వరకు ప్రసారం అవుతుందని, ఇందులో హర్యాంక రాజవంశానికి చెందిన యువరాణిగా పుట్టిన ఓ అమ్మాయి పుట్టుక తోనే తండ్రిని కోల్పోయి, గుడెంలోని అమ్మాయిగా పెరిగిన యువతి కథ ఆద్యాంతం ఆసక్తిక రంగా నడిచే సీరియల్‌లో జాబిల్లికి తన గతం ఎలా తెలుస్తుంది అనేది తెలియాలంటే ప్రతి సోమవారం నుండి శనివారం మద్యాహ్నం 2 గం. ప్రసారం అయ్యే సీరియల్‌ను చూడాలని కోరారు.




# విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

### – ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి – కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల ప్రారంభం





**గరిడేపల్లి/పాలకీడు,అక్టోబర్5,మనంన్యూస్ః** తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, మోడల్ స్కూల్‌లు, కస్తూర్బా కళాశాలలు స్థాపించి పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలో రూ. 1.35కోట్ల రూపాయలతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల భవనం, పాలకీడు మండల కేంద్రంలో రూ. 3.50కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలోను అమలు కావడం లేదని ప్రైవేట్, కార్పొరేట్ విద్య సంస్థలను తలదన్నెల రాష్ట్రంలో బీసీ, మైనార్టీ, ఎస్సీ గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యను అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచాయన్నారు. అనంతరం మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా బాలికల కళాశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# వసతి గృహాలను తరుచు పర్యవేక్షించాలి



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 05 మనం న్యూస్ః** సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు, కళాశాలల వసతి గృహాలను సంబంధిత అధికారులు తరుచు పర్యవేక్షించాలని జడ్పీటిసి బాణాల కవిత అన్నారు. గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 6వ స్థాయి(సాంఘిక సంక్షేమం) సంఘం చైర్ పర్సన్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వసతి గృహాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల వ్యాధులు మలేరియా, టైపాయిడ్, డెంగ్యూ వంటి విష జ్వరాల బారిన విద్యార్థులు పడకుండా అధికారులు శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు చల్లని ఆహార పదర్థాలను కాకుండా అప్పుడే తయారు చేసిన వేడిగా ఉండే నాణ్యమైన వంట పదార్థాలను వడ్డించాలన్నారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు 33 శాతం పెంచడం, రాష్ట్రంలో దళితబంధు అమలు చేయడం వంటివాటిపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ సురేష్‌కూమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆట వస్తువుల పంపిణి



**తిరుమలగిరి అక్టోబర్ 05 మనం న్యూస్ః** మున్సిపల్ కార్యాలయంలో ఆట వస్తువులు, బతుకమ్మ చీరలను గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ పోతురాజు రజిని చేతులమీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ దండు శ్రీను, కౌన్సిలర్‌లు శ్రీలత, ప్రియలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తొండ గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణి**

మండల పరిధిలోని తొండ గ్రామంలో స్థానిక ఎంపిపి స్నేహలత, సర్పంచ్ శాంతరావు గురువారం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, మత్స్యకారుల అధ్యక్షుడు బుడిగె రామాంజనేయులు, వార్డు మెంబర్లు నర్సయ్య పాల్గొన్నారు.

# ట్రాక్టర్ పైనుండి పడి వ్యక్తి మృతి



**తిరుమలగిరి అక్టోబర్ 05 మనం న్యూస్ః** ట్రాక్టర్ పై నుండి పడి వ్యక్తిమృతి చెందిన సంఘటన పట్టణంలోని నందపురం రోడ్డు వెంగపాలెం వాగు వద్ద గురువారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల వివరాలప్రకారం... పట్టణానికి చెందిన ట్రాక్టర్ ఓనర్ చీమల కూమార్(30) అతి వేగంతో ఇసుకను ట్రాక్టర్‌పై నింపుకువచ్చేందుకు వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఈ ప్రమాదంలో కూమార్ మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం తన సోదరుడు విద్యుత్ షాకుతో మృతి చెందాడు. దీనిని మరువక ముందే కూమార్ మృతితో ఆ కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అర్హులైన రైతులకి వెంటనే రుణమాఫీ చేయాలి

**– బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ**

**నల్గొండ అక్టోబర్ –5 (మనం న్యూస్) :** అర్హులైన రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నల్గొండ జిల్లా రైతులు గురువారం నల్గొండ లోని రాష్ట్ర పతి రోడ్డు లో గల కెనరా బ్యాంక్ ముందు రోడ్డు పై సింగం లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టినారు.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా లక్ష లో పు రుణమాఫీ ప్రకటించగా కెనరా బ్యాంక్ లో మాత్రం 6 వేయిలా అకౌంట్ లకి 26 అకౌంట్ లకే రైతు మాపి వచ్చిందని బ్యాంక్ యాజమాన్యం ని రైతులు అడగడానికి వచ్చిన సమాధానం చెప్పకుండా రైతు లని దుర్భషాలాడుతూ బ్యాంక్ నుండి ఎల్లగొట్టడం తో రైతు లు అగ్రహహిచారు ప్రతి రైతుకు రుణమాపీ %ఖ%ఐనట్టు మెసేజ్ వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిరోజు రైతులకు బ్యాంక్ యాజమాన్యం ఫోన్ చేసి ఋణం కట్టాలని లేదంటే జాపత్ చేస్తామంటూ వేడిస్తున్నారు అదేంటి అని రైతులు బ్యాంక్ రాగ బ్యాంక్ మెంజర్ నిర్లక్ష్యం గా సమాధానం చెప్తూ రైతు లను బ్యాంకు నుండి జెంటెస్ ప్రయత్నం చేయగా రైతులు ధర్నా చేసినారు ఈసందర్భంగా రైతులు మాట్లాడుతులు రైతులకు రుణమాపీ కాకా కొత్తరుణాలు ఇవ్వక బ్యాంకు యాజమాన్యం త్రిప్ర ఇబంధులకు గురించేస్తున్నారన్న దీనితో ఉన్నత అధికారులు స్పందించి కలెక్టర్ దృష్టికి తెలియజేయడం తో రైతులను మరియు బ్యాంక్ మెంజర్ ని కలెక్టర్ ఆఫీస్ కి పిలిచి వారం రోజులో అర్హు లైన రైతులందరికి రుణమాపీ



చేపిస్తానని చెప్పి హామీ ఇవ్వడం తో ధర్నా విరమించాము కానీ అట్టి హామీ నెరవేరాపోవడం తో మరోమారు కెనరా బ్యాంక్ ముందు ధర్నా చేయడం తో అగ్రికల్చర్ జేడీ వచ్చి సమస్య పరిష్కారం కోసం హామీ ఇచ్చి బ్యాంక్ మేనేజర్ కి ఆదేశాల ఇచ్చారు కార్యక్రమం లో రైతులుజగల్ రెడ్డి అంజయ్య రుద్రాక్ష రవి ముత్తయ్య యాదయ్య లింగయ్య నగేష్ తదితరులు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పై దాడి ఘటనలో ఎఫ్ఐఆర్ నమోదు



**నాగార్జునసాగర్, అక్టోబర్ 5 మనం న్యూస్:** జర్నలిస్టుపై దాడి చేసిన ఘటనలో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని విజయపురి టౌన్ ఎస్సై సురభి సంపత్ తెలిపారు. వివరాల్లోకి వెళితే సెప్టెంబర్ 29 న సాయంత్రం 6 గంటల సమయంలో పైలాన్ కాలనీకి చెందిన సిహెచ్ సాయి కృష్ణ అనే పత్రికా విలేఖరి తన ఇంటి దగ్గర నుండి బస్టాండ్ కు వెళుతున్న సమయంలో పైలాన్ పిల్లర్ వద్దకు రాగానే పైలాన్ కాలనీకి చెందిన ఉపేందర్ అనే వ్యక్తి సాయికృష్ణను అడ్డగించి బీసీ కాలనీలో జరిగిన వినాయకుని లడ్డూ వేలం పాట, నిమజ్జనం సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని న్యూస్ పేపర్లో తన పేరు ఎందుకు రాయలేదని అసభ్య పదజాలంతో దూషిస్తూ, చేయితో తన చెంపపై బలంగా కొట్టడం జరిగిందని తద్వారా బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి అందుకు దాడి చేసిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ సురభి సంపత్ తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో ఎవరైనా జర్నలిస్టులపై దాడి చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ హెచ్చరించారు.

# ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్

**– సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా – నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**చిట్యాల, అక్టోబర్ 05(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపల్ కేంద్రంలో గత ఎనిమిది రోజుల నుంచి సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ చిట్యాల . నార్కట్పల్లి మండలాల వర్కర్స్ ఆధ్వర్యంలో చిరుమర్తి లింగయ్య నకిరేకల్ శాసనసభ్యులు కు , కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మున్సిపల్ చైర్మన్ కు సమ్మె డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ ఎమ్మెల్యే దృష్టికి గత ఎనిమిది రోజుల నుండి సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం స్పందించడం లేదని ఎమ్మెల్యే ని మంత్రి, ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వీలైనంత తొందరలో పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. గత 18 నెలల కింద ముఖ్యమంత్రి స్వయంగా అసెంబ్లీలో వేతనాలు పెంచుతున్నామని ప్రకటించి ఇప్పటివరకు అమలు చేయకపోవడం వర్కర్స్ అందరూ తీవ్రమైన ఆందోళన నలో ఉన్నారని. నెలల తరబడిగా బిల్లులు రావట్లేదని. పెరిగిన ధరలకు అనుకూలంగా మెనూ చార్జీలను పెంచాలని. వంట సామాగ్రిలను వంట షెడ్లను ప్రభుత్వం నిధులు కేటాయించాలని, గ్యాస్ సబ్సిడీ ధరలకు ఇవ్వాలని, ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేయాలని,గ్రామాల్లో రాజకీయ నాయకుల అధికారుల వేధింపులను అరికట్టాలని,కాటన్ యూనిఫామ్ ఇవ్వాలని. ఇతర డిమాండ్స్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వారు సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని పరిష్కారం



కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మేడి హంస, బొబ్బిళ్ళ అరుణ జ్యోతి, బి సునీత. పట్టి కిష్టమ్మ .సిహెచ్ హేమలత, కే అండా లు, వసంత, నోముల విజయ, ఆవుల అనసూయ, దూడల అలివేలు, అంతటి పద్మ, జిట్ట వాణి, గాదే జయమ్మ, మేడి కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# 9వ వార్డులో ఎంపీ నిధులు 7.50 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్



**కోదాడ,అక్టోబర్ 05మనం న్యూస్:** ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులతో కోదాడ నియోజకవర్గంలో గ్రామాల్లో పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశామని మాజీ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు గురువారం కోదాడ పట్టణంలోని 19వ వార్డులో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధుల నుండి మంజూరైన 7.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. కోదాడ మున్సిపాలిటీలో పలు వార్డుల్లో సిసి రోడ్లకు డ్రైనేజీలకు ఎంపీ నిధులు మంజూరు చేశారన్నారు. కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు.కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలోని 6 గ్యారంటీ స్కీములను కార్యకర్తలు నాయకులు ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు పట్టణంలో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొల్ల ప్రసన్న కోటిరెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు,కౌన్సిలర్లు గంధం యాదగిరి,బ్రహ్మరెడ్డి,రామచంద్రయ్య, వెంకటరెడ్డి ,బాలాజీ నాయక్,నరేష్ నాయక్,పాలేటి నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాలతో సహా పల్లెల రూపురేఖలు మార్చిన కేసీఆర్, ఎమ్మెల్యే సునీత

**గుండాల :** గత 60 సంవత్సరాల కాలం నుండి అభివృద్ధికి నోచుకోని పట్టణాలు పల్లెలు కేవలం 10 సంవత్సరాల ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో పట్టణాలతో సహా పల్లెలను ఎంతో అభివృద్ధి చేసి రూపురేఖలు మార్చారని ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి తెలిపారు గురువారం రోజున మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్లు నూతన గ్రామపంచాయతీ భవనాలు కమ్యూనిటీ హాల్ లకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ కేసీఆర్ కృషితో గ్రామాలలో సిసి రోడ్లు డంపింగ్ యార్డులు స్మశానవాటికలు పల్లె ప్రకృతి వనాలు క్రీడా ప్రాంగణాలు నర్సరీలతో పల్లెలు పచ్చదనంగా మారాయని అన్నారు రాష్ట్రంలో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్నారని తెలిపారు రాబోయే రోజులలో ప్రజలు ఆశీర్వదించి బి ఆర్ ఎస్ పార్టీ నీ గెలిపించి ముచ్చటగా మూడవసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ జెడ్పిటిసి గోల్కొండ లక్ష్మీరాములు జిల్లా కోఆప్షన్ నెంబర్ ఎండి ఖలీల్ గార్లపాటి సోమిరెడ్డి వైస్



ఎంపీపీ మహేందర్ రెడ్డి మందడి రామకృష్ణారెడ్డి సంఘ వేణుగోపాల్ గడ్డమీద పందరి తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు

# ఉస్మానియా విశ్వ విద్యాలయం లో డాక్టరేట్ పొందిన వీరాంజనేయులు



**అనంతగిరి అక్టోబర్ 05( మనం న్యూస్) :** అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన మట్టపల్లి వీరాంజనేయులు ఉస్మానియా యూనివర్సిటీ విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రకటించింది. తన పరిశోధనలో అధ్యయనంలో భాగంగా మాగ్నిట్యూడ్ ఆఫ్ జువెనైల్ డేలిక్వేన్సీ ఇన్ తెలంగాణ స్టేట్ –ఏ కేస్ స్టడీ ఆఫ్ ఆబ్జర్వేషన్ హెూమ్ ఫర్ బాయ్స్ వరంగల్ జోన్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ఆయనను వరించింది. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆచార్యులు వెంకటరమణ పర్యవేక్షణలో పిహెచ్డి పూర్తి చేసిన వీరాంజనేయులు గత పది సంవత్సరాలుగా ఖమ్మంలోని కాకతీయ విశ్వవిద్యాలయ పీజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పార్ట్ టైం గా, సోషల్ వర్క్ డిపార్ట్మెంట్లో అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. పలు జాతీయ పరిశోధన పత్రాలను ప్రచురించారు. డాక్టరేట్ రావడంతో వీరాంజనేయులును గ్రామస్తులు బంధువులు స్నేహితులు అభినందించారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం అందించాలి : జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**భువనగిరి, అక్టోబర్ 5 (మనం న్యూస్):** మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి అధికారులకు సూచించారు. గురువారం నాడు ఆయన వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి నేటి నుండి ప్రారంభించే ముఖ్యమంత్రి అల్పాహార పథకం ఏర్పాట్లను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం పరిశుభ్రంగా, వేడిగా అందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న మధ్యాహ్న భోజనం మెనూను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, మండల విద్యాశాఖ అధికారులు నాగవర్ధనరెడ్డి, శ్రీధర్, ఉపాధ్యాయులు ఉన్నారు.



# నాంపల్లి మండలం డివిజన్ కావద్దని కుట్రలు చేస్తున్న కూసుకుంట్ల

నాంపల్లి మండలాన్ని తొక్కేయాలని ప్రతిపక్షాలను అవమానించిన కుసుకుంట్ల
- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
- బేషరతుగా క్షమాపణ చెప్పాలని అఖిలపక్షాల డిమాండ్
-నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధించేవరకు ఉద్యమం ఆగదని అఖిలపక్షాల వెల్లడి



**నాంపల్లి :** మండల కేంద్రమైన నాంపల్లిలో అఖిలపక్షాలు, ప్రజా సంఘాలు, రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రెవిన్యూ డివిజన్ సాధన కోసం నిరాహార దీక్షలు చేస్తున్న ఉద్యమకారులపై రోజుకు ఒక్కొక్కరు వెయ్యి రూపాయలు తీసుకొని ఉద్యమం చేస్తున్నారని అనుచిత, అసత్య ఆరోపణలు చేయడంతో గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి , దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. బుధవారం నాంపల్లి నుండి కొండమల్లేపల్లి కి వెళ్లే ఆర్ అండ్ బి డబుల్ రోడ్డు నిర్మాణపు పనులకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి తో కలిసి వచ్చిన మునుగోడు ఎమ్మెల్యే, ఉద్యమకారులు మంత్రికి వినతి పత్రం సమర్పిస్తుండగా అక్కడే ఉన్న ఎమ్మెల్యే రెవిన్యూ డివిజన్ ఉద్యమకారులు డబ్బులు తీసుకొని ఉద్యమం చేస్తున్నారని ఆరోపించడంతో ఎంతో మానసిక శోభకు గురైన ఆందోళనకారులు అఖిలపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కూచుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వెంటనే తన పద్ధతి మార్చుకొని ఆందోళనకారులకు క్షమాపణ చెప్పుకుంటే వచ్చే శాసనసభ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. చావు తప్పి కన్నులు లొట్ట పోయినట్టు మునుగోడు ఉప ఎన్నికల పుణ్యాన రెండవసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన మూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పూర్వపు తాలూకా కేంద్రమైన నాంపల్లి పై వివక్ష చూపుతో ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నల్లగొండ జిల్లా పరిధిలోని మునుగోడు నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రి మంజూరు అయితే హెచ్ఎండిఏ పరిధిలోని యాదాద్రి భువనగిరి జిల్లా హైదరాబాదు విజయవాడ ప్రధాన జాతీయా రహదారిపై ఉన్న, చౌటుప్పల్ లో వంద పడకల ఆసుపత్రి ఎలా నిర్మిస్తారని, నాంపల్లి, మర్రిగూడెం, చండూరు, గట్టుపల్, మునుగోడు మండలాలకు ఆ వంద పడకల ఆసుపత్రి వల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంత మండలాలను విస్మరించి హైదరాబాదుకు పూత వేటు దూరంలో ఉన్న చౌటుప్పల్ లో ఆస్పత్రి ఏర్పాటు చేయడం వల్ల మునుగోడు నియోజకవర్గం లోని గ్రామీణ మండలాలకు తీవ్ర అన్యాయం చేశారని ఎమ్మెల్యే పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే సంస్థాన్ నారాయణపురం లో రెసిడెన్షియల్ పాఠశాల ఉండగా మరో రెసిడెన్షియల్ పాఠశాలను మళ్లీ తన సొంత మండలంలో ఏర్పాటు చేసుకున్నారని, వారన్నారు. 1982లో నల్లగొండ తాలూకా నుండి కొత్త తాలూకా ఏర్పడిన చండూరు నుండి సంస్థాన్ నారాయణపురం మండలాన్ని చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్లో కలిపేసుకున్న ఎమ్మెల్యే నూతనంగా మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా చండూరు మండల ప్రజలకు రెవిన్యూ డివిజన్ చేస్తానని హామీ ఇచ్చి రెవిన్యూ డివిజన్ చేశారని, అదే సమయంలో పూర్వపు దేవరకొండ తాలూకా నుండి 40 సంవత్సరాల క్రితం తాలూకా కేంద్రంగా ఏర్పడిన నాంపల్లి ని చండూరు రెవిన్యూ డివిజన్లో ఎలా కలుపుతారని ఆందోళనకారులు ప్రశ్నించారు.

గత 22 రోజులుగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధన కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న అఖిలపక్షాలు, ప్రజా సంఘాలు, రెవిన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులపై ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్వపు తాలూకా కేంద్రమైన నాంపల్లి ని రెవిన్యూ డివిజన్ చేసేవరకు తమ పోరాటం ఆగదని అన్నారు. ప్రస్తుతం నాంపల్లి ని రెవెన్యూ డివిజన్ చేయడం సాధ్యం కాకపోతే యధావిధిగా దేవరకొండ రెవెన్యూ డివిజన్లోనే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా నాంపల్లి లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్, ఐటిఐ, వంద పడకల ఆసుపత్రి, బస్ స్టేషన్, బస్ డిపో, మాల్ నుండి ముసలమ్మ చెట్టు వరకు, మల్లెపల్లి నుండి నాంపల్లి మునుగోడు ద్వారా చిట్యాల వరకు నాలుగు వరసల రోడ్లు ఏర్పాటు చేయాలని, వారు డిమాండ్ చేశారు. ఆందోళన కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు , మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు మొగుదాల పార్వతమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదెపాక వేలాద్రి, నాంపల్లిసంజీవ, బీఎస్పీ మండల శాఖ అధ్యక్షుడు పల్లె వినోద్ కుమార్, ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరిగి సుధాకర్ మహారాజ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఊరి పక్క వెంకటయ్య, గిరి స్వామి, ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు బుష్పాక శాంతి కుమార్ , దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుష్పాక వెంకటయ్య, బీజేవైఎం జిల్లా కోశాధికారి పానుగంటి వెంకటయ్య గౌడ్, బీజేవైఎం మండల శాఖ అధ్యక్షుడు నాంపల్లి సతీష్, డోలు దెబ్బ అధ్యక్షుడు పొన్నాల మల్లయ్య యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ గాదెపాక నాగరాజు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.కె చాంద్ పాషా, అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, ఆందోళన కార్యక్రమంలో పాల్గొని రాస్తారోకో, దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చిరుమర్తి లింగయ్య

**చిట్యాల, అక్టోబర్ 05(మనం న్యూస్ ):** చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామంలో రూపాయలు రెండు కోట్లతో నిర్మించనున్న తాళ్ల వెల్లంల గ్రామం నుండి ఊకోండి గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రూపాయలు 20 లక్షలతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు, రూపాయలు 10 లక్షల సీసీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. అనంతరం యువకులకు క్రికెట్ కిట్లుఅందజేశారు. బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేసీఆర్ ప్రభుత్వం ఎక్కడా లేని విధంగా అభివృద్ధి పనులను నిర్వహిస్తుందని, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని,



మూడవ సారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల జెడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్, తాళ్ల వెల్లంల గ్రామ మాజీ ఎంపిటిసిలు జనగాం నరసింహ గౌడ్, కల్లూరి మల్లారెడ్డి, నక్క కృష్ణ, గోపగోని స్వామి, మామిడాల పాండు, మాధగోని సాయి రత్నం, నల్లబెల్లి రమేష్, నల్లవెల్లి శంకర్, బత్తుల వెంకన్న, బత్తుల లింగస్వామి, పంచాయతీరాజ్ కార్యదర్శి మాధవరెడ్డి, ఏఎన్ఎం శైలజ, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# మాణిక్ రావు థాక్రే కలసిన డిసిసి అధికార ప్రతినిధి పాషం నరేష్ రెడ్డి



**నల్గొండ –అక్టోబర్ 5 (మనం న్యూస్ ) :** ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ రావు థాక్రే హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసిన కాంగ్రెస్ పార్టీ నల్లగొండ డీసీసీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్. నల్లగొండ జిల్లాలోని రాజకీయ పరిస్థితులను వివరించారు. గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్షలు రెండుసార్లు రద్దు కావడం కేసీఆర్ ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యానికి నిదర్శనం అని వివరించారు. పరీక్షల ప్రిపరేషన్ కొరకు వేలాది రూపాయలు, సమయం వెచ్చించిన నిరుద్యోగులకు రెండు సార్లు పరీక్షలు రద్దు కావడం తీవ్ర నిరాశకు గురిచేసింది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ పార్టీని పోరాటాలకు సిద్ధం చేయాలని విజ్ఞప్తి చేశారు. కెసిఆర్ ప్రభుత్వ విద్యార్థుల, యువత, నిరుద్యోగుల, ఉద్యోగుల, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జైల్ భరోకార్యక్రమం చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు .పోటీ పరీక్షల నిర్వహణలో టిఎస్పిఎస్సి అసమర్థత, నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా బోర్డును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్పీఎస్సీ ముట్టడి కార్యక్రమం చేపట్టవలసింది గా కాంగ్రెస్ పార్టీని ఆదేశించవలసిందిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జిని కోరిన నాయకులు. ఈ కార్యక్రమంలో నాయకుడు తన్నీరు యాదయ్య, మైనార్టీ నాయకుడు షేక్ మస్తాన్, యువజన కాంగ్రెస్ నాయకుడు జాకటి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ




**భువనగిరి, అక్టోబర్ 5 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతి సంవత్సరం పంచుతున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం భువనగిరి పురపాలక సంఘ కార్యాలయం నందు మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నబోయిన ఆంజనేయులు మహిళ ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దిడ్డికాడి భగత్, పంగరెక్క స్వామి, జిట్టా వేణుగోపాల్ రెడ్డి, బానోత్ వెంకట్ నర్సింగ్ నాయక్ మరియు నాయకులు తుమ్మల పాండు, అధికారులు, మహిళలు, అర్.పి.లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒకే గ్రామంలో 9 మంది పోలీస్ జాబ్స్



**చండూరు – అక్టోబర్ 5 (మనం న్యూస్) :** బుధవారం విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన 9 మంది పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. వారిలో 8 మంది యువకులు 1 యువతి ఉన్నారు. మల్లికార్జున్, సురేష్, రామ్, సైదులు, శశి పాల్, శ్రీను, విష్ణువర్ధన్ రెడ్డి, రాజిరెడ్డి, నందిని ఉద్యోగాలు సాధించారు. వీరంతా నిరుపేద కుటుంబానికి చెందిన వారే. ఒకే గ్రామానికి చెందిన 8 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడం పట్ల వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## రెవెన్యూ డివిజన్ మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలని రాస్తారోకో చేపట్టిన మునుగోడు నాయకులు



**మునుగోడు అక్టోబర్ 05(మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నియోజకవర్గ కేంద్ర హక్కుల సాధన సమితి జాయింట్ యాక్షన్ కమిటీ అధ్వర్యంలో రెవెన్యూ డివిజన్, మున్సిపాలిటీ 30 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలు, ఎస్బిఐ బ్యాంక్, ఏర్పాటు చేయాలని రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ%శీ% ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పెద్ద యెత్తున నినాదాలు చేశారు. నియోజకవర్గ కేంద్ర హక్కుల సాధనకై మండల ప్రజాప్రతినిధులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో. సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, జేఏసీ నాయకులు పాలకూరి నరసింహ గౌడ్, పోలగొని సత్యం,నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి,పాల్వాయి చెన్నారెడ్డి, సురిగి నరసింహ గౌడ్, జిట్టగొని యాదయ్య, మేక ప్రదీప్ రెడ్డి, పందుల భాస్కర్, యారాసాని శ్రీను, యరా సాని దినేష్, పందుల సురేష్, తీగల శశి , పులకరం హనుమంత్, బొమ్మగొని అనిల్, గోసుకొండ స్వామి, జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా మారుస్తా

### – గ్రామాల,పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,అక్టోబర్ 05మనం న్యూస్:** కోదాడ పట్టణాని సర్వాంగ సుందరంగా మారుస్తా అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని 35,14,18 వార్డులో కోట్ల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు. అనంతరం 100%ఎఙ% ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాల,పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. పట్టణాల్లో, గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా అని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా,24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ. 1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌలికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,వార్డు కౌన్సిలర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆడబిడ్డల పెండ్లిళ్లకు పెద్దన్న సి.ఎం కేసీఆర్



**హాలియా,అక్టోబర్ 05మనం న్యూస్:**నాగార్జునసాగర్ నియోజకవర్గం వ్యాప్తంగా హాలియా పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వివిధ మండలాలకు చెందిన 242 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేతలి లిఎమ్మెల్యే గారు మాట్లాడుతూలి నాగార్జున సాగర్ నియోజకవర్గం ప్రజనీకం సేవకై నా జీవితం అంకింతం చేశా... ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా భావించి పాలన సాగిస్తున్నాం... ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుండి తీరుస్తున్నామని ఎమ్మెల్యే లినోముల భగత్లి గారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎర్పాటు అయ్యాకా సిఎం కేసీఆర్ గారు పేద ఆడపిల్లల పెండ్లికి బారం కావద్దని పేద ఆడబిడ్డల కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి ఆర్థికంగా చేయుతనందిస్తూ పేదింటి ఆడబిడ్డల పెళ్లీలకు మేనమామగా కేసీఆర్ గారు మారారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. ఎన్నికల ముందు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చారని అన్నారు. పేదల కోసం ప్రవేశపెట్టిన షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి వంటి అనేక పథకాలను అర్హులైన ప్రజలు ఆస్వాదిస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఆడ పిల్లల పెళ్లిళ్ల కోసం ఏనాడు ఆలోచించలేదని, ఆడ పిల్లల పెళ్లిళ్లు చేయాలంటే తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా ఉండేదని, కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్ష నూట పదహారు రూపాయలు అందించి వారి కుటుంబంలో ఒకరిగా ఉన్న ఏకైక గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో.. ఆయురారోగ్యాలతో ఉండడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పి వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు,హలియా, నిడమానూర్ మార్కెట్ ఛైర్మన్ లు జవ్వాజి వెంకటేశ్వర్లు,మర్ల చంద్రారెడ్డి, %దీ=ా% రాష్ట్ర నాయకుడు కర్ణ బ్రహ్మారెడ్డి,మార్కెట్ వైస్ ఛైర్మన్ ఆడెపు రామలింగయ్య, పాక్స్ వైస్ ఛైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి,తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య,మండల ప్రధాన కార్యదర్శులు యనమల సత్యం,పోతుగంటి తిరుమలేష్,మార్కెట్ డైరెక్టర్ లు పొదిల్ల శ్రీనివాస్, సురభి రాంబాబు,హరికృష్ణ,పోశం శ్రీనివాస్ గౌడ్,వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు వివిధ మండలాల లోని ముఖ్య నాయకులు, వివిధ మండలాల ఏంఆర్ లు, ప్రజా ప్రతీనిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రముఖులను కలిసిన నాయకులు





**చింతపల్లి అక్టోబర్ 5(మనం న్యూస్):** మాజీ సీఎల్పీ నేత కుందూరు జనారెడ్డి, మాజీ పిసిసి అధ్యక్షుడు ఉత్తంకుమార్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి లను చింతపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం స్వగృహంలో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ మాజీ చైర్మన్ దొంతం సంజీవరెడ్డి మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో భూస్థాపితం చేయాలని ఆ రోపించారు. రాష్ట్రంలో రాచరిక పరిపాలన కొనసాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు రానున్న ఎన్నికల్లో ఓటుతో తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం అవసరం ఉందన్నారు. ప్రజా సంక్షేమ పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు

## డిండి పట్టణంలో కాంతివంతమైన వెలుగు

### –డిండి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా మారుస్తా: ఎమ్మెల్యే రవీంద్ర కుమార్




**చింతపల్లి, అక్టోబర్ 5(మనం న్యూస్):** డిండి పట్టణంలో కాంతివంతమైన వెలుగులతో అభివృద్ధిలో ముందుకు వెళుతుంది అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం డిండి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......పట్టణాలలో వెలుగులు విరాజిల్లుతున్నాయన్నారు. ప్రతి పట్టణంలో ఎల్ఈడి కాంతులు విరాజీలనున్నాయి అని ఆయన తెలిపారు. పట్టణాన్ని సర్వాంగ సుందరంగా మారుస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు,రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్ రావు,స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న,%ూాజూ% చైర్మన్లు మాధవరం శ్రీనివాస్ రావు,తుం నాగార్జున్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగా రెడ్డి,బిఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,అవిరినేని గోపాల్ రావు,ఎంపీటీసీలు వెంకటయ్య, రాధిక,గ్రామ అధ్యక్షుడు గెలమోని శ్రీను,భగవంతు రావు,గొడుగు వెంకటయ్య,తండు చంద్రయ్య,గుర్రం రాములు,బాధమోని శ్రీనివాస్ గౌడ్,కలిమ్,ఈశ్వరయ్య, బలముల తిరపతయ్య,గుర్రం సురేష్, రషీద్, బాసిత్, బొడ్డుపల్లి జయంత్,తండు వెంకటయ్య,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గురుకులానికి బహుమతుల పంట



**నాగార్జునసాగర్ అక్టోబర్ 5 మనం న్యూస్:** నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ గురుకుల కళాశాల, పాఠశాల విద్యార్థులు 14 ,19 సంవత్సరాల మధ్య వయసు వారు కొల్లి ముంతలపహాడ్ జరిగినటువంటి జిల్లాస్థాయి ఆటల పోటీలలో విన్నర్ అప్ గా నిలిచారు. హై జంప్ లాంగ్ జంప్, రన్నింగ్ ,కోకో, లాంటి ఆటలలో ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించి మహాత్మ జ్యోతిబాపూలే కు పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ గురుకుల కళాశాల వారి పాఠశాల విద్యార్థుల ప్రతిభ మరువ లేనిదని రాబోయే ఆటలలో విజయం సాధించాలని అంటూ శారీరికంగా మానసికంగా ఎదుగుదల ఉన్నప్పుడే విద్యార్థి లో మానసిక సంకటిత పరిస్థితి నుంచి బయటపడగలుగుతారని అప్పుడే విద్యపై ఆసక్తి పెరిగి అంచెలంచెలుగా ఎదుగుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**భువనగిరి, అక్టోబర్ 5 (మనం న్యూస్):** బ,ు వ న గి రి పట్టణంలోని 17వ వార్డు నవత ట్రాన్స్పోర్ట్ ప్రక్కన వీధిలో గల పానుగంటి నరసింహ చారికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహాయ నిధి నుండి సీఎం రిలీఫ్ ఫండ్ 60 వేల రూపాయల చెక్కును ఆ కుటుంబానికి 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17వ వార్డు అధ్యక్షులు గాదె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి కృషి..!

- ఆయకట్టుల్లో మరింత సాగుకు ఇరిగేషన్ ప్రాజెక్ట నిర్మాణం..!
- సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చేపట్టడమే లక్ష్యం
- శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**మిర్యాలగూడ అక్టోబర్ 05 (మనం న్యూస్) :** సీఎం కేసీఆర్ పాలనలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, అందుకు నిదర్శనంగా అన్ని పల్లెలకు బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం జరిగి రవాణ సదుపాయం పెరిగిందని ఇతర ప్రాంతాలకు రోడ్ల పనులు ప్రారంభమవుతున్నాయని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండలం కుక్కడం నుంచి పూసలపాడు వరకు రూ. 60 లక్షలతో 3.8 కిలోమీటర్ల మేర రోడ్డు, గంద్రవానిగూడెంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న జీపీ బిల్డింగ్, ఆగమోత్కూరు వద్ద రూ. 3.28 కోట్లతో వంతెన, సీత్యా తండా వద్ద రూ. 9.30 కోట్లతో చేపట్టే తోపుచర్ల ఎత్తిపోతల స్కీంకు, సీత్యా తండా నుంచి మంగాపురం వరకు 2.40 కోట్లతో నిర్మించే రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు తో కలిసి శంకుస్థాపన చేసింద్రు. ఇదే మండల పరిధిలోని బొమ్మకల్, ఆగమోత్కూరు వద్ద 7.36 కోట్లతో నిర్మించిన చెక్ డ్యాంలను అదే విధంగా రూ. 7.36 కోట్లతో చేపట్టిన కల్వెలపాలెం నుంచి మంగాపురం రోడ్లను ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో కలిసి ఆయన మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకర్గంలో మరింత పంటల సాగు విస్తీర్ణం పెంచే లక్ష్యంతో స్థానిక రైతుల అవసరాల మేరకు ప్రభుత్వం ఎత్తిపోతల స్కీంల నిర్మాణం చేస్తోందన్నారు. 13.10 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయగా 14.72 కోట్ల పనులను ప్రారంభించినట్లు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి పనులను చేపట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అనంతరం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ బీసీ బాలికల గురుకుల ఆవరణలో చేపట్టిన ఉమ్మడి నల్గొండ జిల్లాస్థాయి బీసీ బాలికల అండర్ 14,19 స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకకు హాజరై విజేతలకు బహుమతులు అందజేసింద్రు. స్టూడెంట్స్ చదువుతో పాటు ఆటల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు ఆగ్రోస్ ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి,రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో బి. చెన్నయ్య, డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు

- కాంగ్రెస్ పట్ల ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 5 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాల కు ఆకర్షితులైన టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం రాజపేట మండలం బూర్గుపల్లి గ్రామం నుండి బిఅరెస్ పార్టీ కి చెందిన నాయకులు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని అన్నారు. సబండవర్గాలకు ప్రజాకర్షణ ప ధ ´ కా ల ను అ ం ది ం చే ది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నా య ం క ం ల ం కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు గ్రామ ఉప సర్పంచ్ జూకంటి వెంకటేష్ గ్రామ పాల సంఘం చైర్మన్ నా రెడ్డి యాకోబ్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్ మాడిశెట్టి జనార్ధన్ నా రెడ్డి మల్లారెడ్డి,నారెడ్డి మోహన్ రెడ్డి,విజయ్ రెడ్డి,మల్లారెడ్డి,కృష్ణ రెడ్డి,జూకంటి చెన్నయ్య,మాడి షెట్టి మహేందర్,డప్పు రమేష్,తూర్పు పాటి చంద్రం తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నమిలే మహేందర్ గౌడ్, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి బుడిగ పెంటయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు జూకంటి చెన్నయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంజ నరేష్, మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య, మండల నాయకులు చిన్న పోశయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు

# మంత్రి కేటీఆర్ సభను సక్సెస్ చేయాలి..!

- వేలకోట్లతో మిర్యాలగూడ అభివృద్ధి..!
- కార్యకర్తలందరినీ గుర్తుపెట్టుకుంటా..!
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



**మిర్యాలగూడ అక్టోబర్ 05 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ తో కలిసి అభివృద్ధి వైపు నడిపిస్తున్న పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఈ నెల 10వ తేదీన మిర్యాలగూడకు రానున్నారని ఆయన హాజరు కానున్న బహిరంగ సభ ను పార్టీ శ్రేణులు, ప్రజలు సక్సెస్ చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు పిలుపుని ఇచ్చారు. గురువారం సాయంత్రం స్థానిక ఎస్వీ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో గడిచిన తొమ్మిదిన్నర ఏళ్లు గా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు నిమిత్తం సుమారు 13 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. తన పాలన సాఫీగా సాగేందుకు, తాను గెలిచేందుకు నిరంతరం శ్రమిస్తున్న కార్యకర్తలందరినీ గుర్తుపెట్టుకుంటామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటిని ప్రజలకు చేర్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమములో రైతు ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతారెడ్డి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, నియోజక వర్గ మండలాల జెడ్పిటిసిలు, ఎంపిపి లు, ఎంపిటిసి లు, ఎంపిటిసిలు, సర్పంచులు, కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.


# లతీఫ్ ష ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలి

- లతీఫ్ గుట్ట పైకి రోడ్డుపై బాధ్యత నాదే
- నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



**నల్గొండు అక్టోబర్ (మనం ప్రతినిధి) :** లతీఫ్ సాహెబ్ గుట్టపైకి రోడ్డు వేసే బాధ్యత నాదేనని గత పాలకుల నిర్లక్ష్యంతో ఎక్కువ నిధులు వెచ్చించాల్సి వస్తుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు.సయ్యదా లతీఫుల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవ కమిటీ సమావేశాన్ని గురువారం గుట్ట మెట్ల వద్ద నిర్వహించిన ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నవంబర్ రెండవ తేదీ నుండి ఐదవ తేదీ వరకు మతాలకు అతీతంగా జరుగుతున్న హజ్రత్ సయ్యదా లతీఫుల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఉర్సుకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగక కుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. తక్షణమే గుట్టపైకి ఉన్న మెట్లకు మరమత్తులు చేపట్టాలని సూచించారు.వరుసగా రెండేళ్లు కరోనా మహమ్మరి వల్ల చాలా పనులు పెండింగ్లో ఉండిపోయాయని కరోనా ముగిసిన అనంతరం అత్యవసరంగా చేయాల్సిన పనులపై దృష్టి సారించి వాటిని పూర్తి చేయిస్తున్నామని అన్నారు. గతంలో రూ. కోట్లు ఖర్చు చేస్తే గుట్టపైకి రోడ్డు పూర్తయేదని కానీ అప్పట్లో పాలకుల నిర్లక్ష్యం వల్లన ప్రస్తుతం రోడ్డు నిర్మించడానికి రూ.45 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. ఎక్కువ ఖర్చు అవుతున్నందున పనుల్లో కొంత ఆలస్యం జరుగుతుందని దీనిని అర్థం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం నిర్మించిన షాదీఖానా ఎవరికి ఉపయోగపడడం లేదని దాని స్థానంలో 2వేల మంది సీటింగ్ కెపాసిట్తో కొత్త షాదీఖానా నిర్మించాలనేది తన ఆలోచనని దీన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు.మైనార్టీల కోసం ప్రత్యేకంగా హౌజింగ్ బోర్డు కాలనీ నిర్మిం చాలనేది తన ఆలోచనని మత పెద్దలందరూ కలిసి వస్తే దాన్ని సహకారం చేసి చూపిస్తానని ప్రకటించారు.సమావేశంలో మునిసిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమిషనర్ కెవి. రమణాచారి, స్థానిక కౌన్సిలర్ మారగోని నవీన్ గౌడ్, సయ్యద్రషీద్ ఖాద్రి. సయ్యద్ జమాల్ ఖాద్రి . సయ్యద్ సమీఖాద్రి, సయ్యద్ సల్మాన్ ఖాద్రి, సయ్యద్ జాఫర్, ఖాజాహషం, చాంద్పాన్, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రజీయొద్దీన్, మాజీ కౌన్సిలర్ అహ్మద్ కలీం, బాబా జియాఉద్దీన్, సయ్యద్ ఎజాజ్, సయ్యదోషం తదితరులపాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేద పేదలకు గృహ లక్ష్మీ పథకం వర్తింపజేయాలి



**అడవిదేవులపల్లి, అక్టోబర్ 5, (మనం న్యూస్ ):** మండల కేంద్రం లో అర్హులైన నిరుపేద పేదలకు గృహ లక్ష్మీ పథకం వర్తింపజేయాలని గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో రెండవ వార్డ్ సభ్యులు దేవతల సైదులు సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వరి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మండల కేంద్రంలో గృహలక్ష్మి పథక%శీ% నిరుపేద , మధ్యతరగతి ప్రజలకు ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే చేసి ఎవరు పేద నిరుపేదలు గా గుర్తి%శీ%చి నిజమైన లబ్ధిదారులను ఎ%శీ%పిక చేయాలని అన్నారు.రాజకీయ నాయకుల జోక్యం లేకుండా అధికారులు అర్హులను ఎపి%శీ%కచేసి ఇండ్లు లేని పేద, మధ్య తరగతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరినారు.అడవిదేవులపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీల్లో పేద మధ్యతరగతి కుటుంబాలకు కాకుండా అనర్హులైన వారికి భూములు,ఇండ్లు ఉన్నవారిని గృహ లక్మి పథ కానికి అర్హులు గా గుర్తిస్తూన్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము నిరుపేద పేదలకు మధ్యతరగతి కుటుంబాలకు అర్హులను గుర్తి%శీ%చి గృహలక్ష్మి పథకాలు వర్తింపజేయాల ని ఒక పక్క చెబుతున్న అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించండ0 లేదని ఆవేదన వ్యక్తం చేసినారు. గృహలక్ష్మి పథకం అర్హులైన పేదవారికి నిరుపేదలకు వర్తింపజేయాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు పరిశీలన చేసి నిజమైన లబ్ధిదారులు ఎవరైతే నిరుపేదలు ఉన్నారో వారికి వర్తి%శీ%పజేయాలనీ వినతి పత్రం లో పేర్కొన్నాని తెలిపారు. ఇండ్లు లేని పేద ప్రజలు మాకు ఇల్లు కూలిపోయింది మాకు ఇల్లు లేదు అసలు మాకు గృహ లక్ష్మీ పథకం కింద మమ్మల్ని గుర్తిచడం లేదని వాపోతున్నారని తెలిపారు. కావున అధికారులు ప్రజా ప్రతినిధులు పేద ప్రజలకు గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని కోరుకుంటూ న్నానని అన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కి యువత ఆకర్షితులవుతున్నారు

**– భారీగా బీఆర్ఎస్ లో చేరికలు – డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 5 (మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీకి యువత ఆకర్షితులు అవుతున్నారని గత నెల రోజులుగా ఏడు వేల పైచిలుకు కాంగ్రెస్ ,బిజెపి పార్టీ ల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారని వారిలో 35 శాతం యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారని టెస్కాబ్ వైస్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి అన్నారు. గురువారం గొంగిడి నిలయంలో ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి సుమారు 300 మంది నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు ,వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దూరదృష్టితో అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో గొంగి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తూ ప్రజల మధ్యనే ఉంటున్న గొంగిడి సునీతకు ప్రజలు బ్రహ్మరథం పడతారని అన్నారు. సుమారు 50 వేల పైచిలుకు ఓట్లతో గొంగిడి సునీత మహేందర్రెడ్డి గెలవడం ఖాయమని అన్నారు. ప్రజలు కేసీఆర్ వెంటనే ఉన్నారని కెసిఆర్ అంటే నమ్మకం అని ఏ హామీని ఇచ్చిన నిలబెట్టుకోవడం కేసీఆర్ కె దక్కుతుందని తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ అమలు కావడం లేదని దేశం మొత్తం తెలంగాణ వైపే చూస్తుందని ఈ ఘనత సాధించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు యాదవ సంఘం అధ్యక్షులు మాదా బాల నర్సయ్య యాదవ్ మాజీ వార్డు సభ్యులు ఎడ్ల మహేందర్ రెడ్డి వార్డు సభ్యులు పురుషోత్తం రెడ్డి పాల సంఘం సొసైటీ డైరెక్టర్ చిన్న గాని భూపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూర్గు ఉపేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు బూరుగు చిన్న ఉపేందర్ రెడ్డి యువజన సంఘం కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం శ్రీనివాస్ రెడ్డి జంగం మహిపాల్ రెడ్డి మార్కు అంజయ్య సారంగల శ్రీను పూల బోయిన పాండు కొరిమిరాజు అన్నం మహేందర్ రెడ్డి అన్నం రంజిత్ రెడ్డి రాపోలు రాజిరెడ్డి రామకృష్ణ జహంగీర్ తో పాటు సుమారు 300 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరసింహారెడ్డి నరేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు ఎడ్ల అమరేందర్ రెడ్డి ఏఎంసి ఎక్స్ చైర్మన్ రవీందర్ గౌడ్ టిఆర్ఎస్ నాయకులు, కరుణాకర్ రెడ్డి ఎంపీటీసీ కర్ణాకర్ సర్పంచ్ మహేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి టిఆర్ఎస్వి అధ్యక్షులు భరత్ గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్ టిఆర్ఎస్వి గ్రామ శాఖ అధ్యక్షుడు గుజ్జక్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రోత్సవాల ఉత్సవ కమిటీ ఎన్నిక

**వలిగొండ, అక్టోబర్ 5 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో శివాజీ యువజన సంఘము ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నరాత్రోత్సవాలు 2023 ఉత్సవ కమిటీని గురువారం రోజున ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ కి అధ్యక్షులుగా బచ్చు శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు మైసోళ్ల రాంనర్సు,ఉపాధ్యక్షులుగా సతీష్, కుంభం వెంకటరమణరెడ్డి, మైసోళ్ల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శులు గోగికార్ శ్యామలాల్, రేగురి అమరేందర్, కార్యదర్శులు తోట శేఖర్, బర్ల మల్లేశం, మైసోళ్ల చిన్న మత్స్యగిరి, నాగేలి పాండు, అమనగంటి శివ, కోశాధికారి డోగిపర్తి సంతోష్, మాటూరి విజయ్, ప్రచార కార్యదర్శి మైసోళ్ల ప్రవీణ్, బుంగమట్ల చిన్న మహేష్, గంగదారి విక్రమ్, బోనగిరి నవీన్, సాంస్కృతిక కార్యదర్శి మైసోళ్ల వేణు, మైసోళ్ల ప్రశాంత్, సహాయ కార్యదర్శులు మైసోళ్ల నరేష్, శిష్టి సాయి, కార్యవర్గ సభ్యులు నీరుడు భాను, బుంగమట్ల శ్రీను, మైసోళ్ల ప్రశాంత్, యాట శ్రీకాంత్, గోపారాజు ప్రవీణ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన సంఘము కార్యకర్తలు మైసోళ్ల శంకరయ్య, బోళ్ల సుదర్శన్, గంజి రాంప్రసాద్, గంగదారి దయాకర్, వరకల వెంకటేశం, గట్టు రాజు, మాటూరి కృష్ణ, నీరుడు కృష్ణ, మైసోళ్ల రమేష్, పాతకోట నరేష్, చికటిమళ్ల హరిబాబు, బోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహేందర్‌కు నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు



**తిరుమలగిరి, అక్టోబర్05(మనం న్యూస్):** మండలంలోని తాటిపాముల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరామ్ తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధరావత్ మహేందర్నాయక్ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. మహేందర్ కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్. రఘునందన్‌రెడ్డి పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కె. అంజయ్య, కోర్న ప్రవీణ్, ఎర్ర శ్రీను, ఎల్లయ్య, సురేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే రోల్‌మోడల్

**– అభివద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు**
**– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**



**పాలకీడు,అక్టోబర్5,మనంన్యూస్:** మండల పరిధిలోని బొత్తలపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అత్తి సత్యనారాయణ, రామూర్తి, శ్రీనివాస్, 3కుటుంబాలు గురువారం హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మళ్ళీ అధికారం బీఆర్ఎస్ పార్టీదే అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ప్రతికార్యకర్తకు అండగా ఉంటానని పారీ ట్లో చేరినవారికి సముచిత స్థానం కలిపిస్తానన్నారు. అర్హులైన వారందరికి గ హలక్ష్మీపథకం ద్వారా డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అందిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం లోకి తెస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# అఖిలభారత యాదవ మహాసభ మండల కమిటీ ఎన్నిక



**వలిగొండ, అక్టోబర్ 5 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ మండల కమిటీని గురువారం నియమించడం జరిగింది. అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడుగా రెడ్లరేపాక గ్రామానికి చెందిన నోముల మల్లేష్ యాదవ్ ని ప్రధాన కార్యదర్శిగా, గోపరాజు పల్లి గ్రామానికి చెందిన చిల్లర స్వామి యాదవ్ ని ఉపాధ్యక్షులుగా, గుర్నాథ్ పల్లి గ్రామానికి చెందిన ఆవుల నర్సింహ యాదవ్ ను అఖిల భారత యాదవ మహా సభ జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యం యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు దేగల పాండు యాదవ్ ల చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. అలాగే భువనగిరి నియోజకవర్గ అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులుగా అరూర్ గ్రామానికి చెందిన ఆవుల స్వామి యాదవ్ ని ఉపాధ్యక్షులుగా, పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన వనగంటి రామాహరి యాదవ్ ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహా సభ జిల్లా నాయకులు గంగుల శ్రీనివాస్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ సాంస్కృతిక జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర యాదవ్, నాయకులు జినుకల దా నయ్య యాదవ్, గజ్జి ఐలయ్య యాదవ్ లు పాల్గొన్నారు.

# పీ.ఏ.పల్లి మండలం అజ్మాపురం గ్రామ నిరుపేద విద్యార్థి ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ కు ఎంపిక



**పెద్దఅడిశర్లపల్లి,**

**అక్టోబర్05(మనం న్యూస్) :**

నల్గొండ జిల్లా పీ.ఏ.పల్లి మండలం అజ్మాపురం గ్రామానికి చెందిన పోలే రవి(25)పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో 124 మార్కుల తో ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ గా సాధించారు.రవిది నిరుపేద కుటుంబం తన చిన్నతనంలోనే తన తండ్రి చనిపోవడం జరిగింది.తన తల్లి పోలే ఎల్లమ్మ రోజువారి దినసరి కూలి పని చేస్తూ కొడుకును చదివించింది.కొడుకు పట్టుదలతో హైదరాబాదులో ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ కానిస్టేబుల్ జాబ్ కొట్టడం జరిగింది.గ్రామ ప్రజలు వారి మిత్రులు తదితరులు రవి నీ అభినందిస్తున్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ



**అడవిదేవులపల్లి అక్టోబర్ 5:** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలలో దసరా సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ప్రతి ఇంటి ఆడపడుచుకు చీర అందించాలని సంకల్పంతో చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి అన్ని గ్రామపంచాయతీ లో బతుకమ్మ చీరలు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు అందించడం జరిగింది. అదేవిధంగా మండలంలోని ప్రతి గ్రామపంచాయతీకి క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి వాటి సంబంధించినటువంటి దుస్తులు క్రీడా సామాగ్రి ఆటల సంబంధించిన మెటీరియల్ అందించడం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కుర్ర సేవ్యనాయక్, వైస్ ఎంపీపీ కూరాకుల మల్లీశ్వరి గోపీనాథ్, ఎంపీడీవో మసూద్ షరీఫ్, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, మార్కెట్ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు కో ఆప్షన్ సభ్యుడు బాబ్జాన్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గుండా సీతారామయ్య, ఎంపీటీసీ పేర్ల లింగయ్య, పంచాయతీ కార్యదర్శులు, ముల్లపాటి అనిల్ కుమార్ ఇల్లా నాగి బండి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు

- పని ఎక్కువ వేతనం తక్కువ ఆపరేటర్లకు....
-చాలీచాలని వేదనతో ఆర్థిక ఇబ్బందులు
- ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కంప్యూటర్ ఆపరేటర్ల ఆవేదన
- సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి వేడుకోలు..



**నల్గొండ, అక్టోబర్ 5( మనం ప్రతినిధి) :** గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు పరిస్థితి దయనీయంగా మారింది. చాలీచాలని వేతనాలు, వచ్చే వేతనాలు కూడా ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. నల్గొండ జిల్లాలో 32 మండలాలు ఉండగా( గట్టు పలతో కలుపుకొని ) అందులో 844 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో 76 మంది ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు అనేక సంవత్సరాలుగా కష్టపడి పనిచేస్తున్నారు. ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ఎక్కువగా మండల కేంద్రాల్లో, మేజర్ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్నారు. వీరికి ఎనిమిది నుండి పది గ్రామాల వరకు అటాచ్ చేశారు. ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ప్రభుత్వానికి కావలసిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు నివేదికలను ఎప్పటికప్పుడు ఇస్తూ ఉంటారు. ప్రభుత్వానికి కావాల్సిన నివేదికలను ఆఫ్లైన్ ఆన్లైన్ ద్వారా మీరు అందిస్తూ ఉంటారు.

**- ఈ పంచాయతీ ఆపరేటర్లు చేస్తున్న పనులు ఇవే ు-**

రాష్ట్రం తో పాటు , జిల్లాలో పనిచేస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు జిల్లాలోని పంచాయతీలకు అందుతున్న పథకాలను అనగా పల్లె ప్రగతి, హరితహారం, జనన మరణ ధ్రువీకరణాలు, నిర్మాణరంగం,ఆస్తి మార్పిడి, వ్యాపార లైసెన్సులు, మంత్లీ ఆక్టివిటీ,ఆసరా పెన్షన్లు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్లు కు సంబంధించిన సమాచారం, గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బందు, ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలో పనులు, గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో జడ్పిటిసి, ఎంపీసీలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు కంప్యూటర్ ద్వారా చేస్తూ ఉంటారు. దీనితోపాటు 10 గ్రామపంచాయతీలో ఈ గ్రామ స్వరాజ్ ప్లాన్ ప్లస్,పిఎఫ్, జియో ట్యాగ్,లోకల్ గవర్నమెంట్, డైరెక్టర్ గ్రామపంచాయతీ ఆదాయ,వ్యాయాలను ఎప్పటికప్పుడు కంప్యూటరికరణ చేస్తూ ఉంటారు. పంచాయతీ కార్యదర్శులు చేసే పనులన్నీ ప్రభుత్వ వెబ్సైట్లో నమోదు చేస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తూ ఉన్నారు.

**- జీపీ లకు అవార్డు రావడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారు**

గ్రామ పంచాయతీలకు అవార్డు రావడంలో ఈ పంచాయతీ కంప్యూటర ఆపరేటర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు. జాతీయస్థాయి పంచాయతీల అవార్డు నామినేషన్లో ఆన్లైన్లో నమోదు చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. జాతీయ స్థాయిలో గ్రామపంచాయతీలో అవార్డు రావడానికి ముఖ్యభూమిగా పోషిస్తున్నారు. అయినా కూడా ప్రభుత్వం నుండి వీరికి ఎలాంటి సపోర్టు లభించడం లేదు. అలాగే ఏ శాఖ వారు సమ్మెకు పోయిన పౌర సేవలకు ఆటంకం కలగకుండా ఉండడానికి వీరు విధులు నిర్వహిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొన్ని సందర్భాలలో ఇతర శాఖ విధులను కూడా సమగ్రంగా నిర్వహిస్తూ ప్రజలలో ప్రభుత్వం గురించి మంచి అభిప్రాయాన్ని తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. సమయం ఎక్కువగానే పనిచేస్తూ ప్రభుత్వనికి మంచి పేరు తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. 9 సంవత్సరాల నుండి ఎలాంటి వేతనం నీకు ఆశించకుండా కష్టపడి పని చేస్తూ ముందుకు పోతున్నారు.

**ఉద్యోగ భద్రత కల్పించాలి– మాలోతు సందీప్, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్**



గ్రామపంచాయతీలో పనిచేసే ఈ కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. జిల్లా స్థాయిలో పనిచేస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.

మహిళా ఉద్యోగులందరికీ వేత నముతో కూడిన సెలవులు ఇవ్వాలి

**ఎండి రజియా, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్**

మహిళా ఉద్యోగులందరికీ వేతనముతో కూడిన ప్రసూతి సెలవులను మంజూరు చేయాలి. ఉద్యోగులందరికీ ఆరోగ్య భీమా కల్పించి వారి యొక్క ఆరోగ్య భీమా కల్పించాలి. దూర ప్రాంతాలకు కాకుండా దగ్గర ప్రాంతాల్లో ఉద్యోగం చేసుకునేటట్లు మహిళా ఉద్యోగులకు అవకాశం కల్పించాలి.

**ఎవరైనా మరణిస్తే కారుణ్య నియమాలు కాల కింద ఉద్యోగ అవకాశం కల్పించాలి**

**- కందుల వెంకన్న ,ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్–**



ఈ కంప్యూటర్ ఆపరేటర్లు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించి వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కల్పించే అన్ని వసతులను, సహకారములను ఈ పంచాయతీ ఉద్యోగులకు కల్పించాలి .

# హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 100శాతం హామీలు నెరవేర్చాం

- రాష్ట్రంలో మళ్ళీ అధికారం బీఆర్ఎస్ దే - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- పెంచికల్‌దిన్న, యల్లారం నూతన గ్రామపంచాయితీ భవనాలు ప్రారంభం



**నేరేడుచర్ల,అక్టోబర్5,మనంన్యూస్:** హుజూర్ నగర్ నియోజకవర్గంలో గత 40సంవత్సరాలలో జరగని అభివృద్ధి 4సంవత్సరాల పాలన కాలంలో జరిగిందని హుజూర్‌నగర్ నియోజకవర్గానికి ఇచ్చిన హామీలన్ని 100శాతం పూర్తి చేశామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెంచికల్‌దిన్న గ్రామంలో రూ. 20లక్షలు, యల్లారం గ్రామంలో రూ. 20లక్షలతో నిర్మించిన గ్రామపంచాయితీ భవనాలు, రూ. 80లక్షల రూపాయలతో నిర్మించిన తెలగరామయ్యగూడెం రోడ్డు నిర్మాణం, రూ. 40లక్షలతో నిర్మించి బ్రిడ్జి నిర్మాణాలను గురువారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అభివృద్ధి సంక్షేమ పథకాలే మళ్ళీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. అనంతరం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. నేరేడుచర్ల మండలంలో వివిధ పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేఆరు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తుల పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో సమస్యలు పరిష్కరించాలి

**– అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా**




**గరిడేపల్లి,అక్టోబర్5,మనంన్యూస్:** మండల పరిధిలోని కీతవారిగూడెం సబ్‌స్టేషన్ కార్యాలయం ముందు గురువారం అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ సరఫరాలో వస్తున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం చేపట్టారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు యనాల సోమయ్యలు మాట్లాడుతూ.... ఒక వైపు సాగర్ నీరు రావడం లేదని, బావులు, బొర్ల క్రింద వేసుకున్న పంట పొలాల సాగు విద్యుత్ సరఫరా సక్రమంగా రాకపోవడం వలన పొలాలు ఎండిపోతున్నాయని 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్‌ను, విద్యుత్ సరఫరాలో సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. తక్షణమే లోఓల్టేజ్ సమస్యలు పరిష్కరించి రైతులను ఆదుకోవాలన్నారు. లేని యడల అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మేకల కనకరావు, వెంకటేశ్వర్లు, నాగయ్య, భిక్షం, సాంభయ్య, రాజు, నవీన్, శ్రీను, వెంకటయ్య,జాన్‌రెడ్డి, తిరపయ్య,లుకాస్, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకనకదుర్గ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**పెన్‌పహాడ్, అక్టోబర్05(మనం న్యూస్):** పెన్‌పహాడ్ మండల పరిధిలో లింగాల గ్రామంలో శ్రీకనకదుర్గ ఆలయంలో గ్రామ సర్పంచ్ మామిడి వెంకన్న పురోహితులు ఇరువంటి సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో శ్రీకనకదుర్గ ఆలయ కమిటీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ అధ్యక్షులుగా కేశిరెడ్డి కోటిరెడ్డి, ఉపాధ్యక్షులుగా నలపు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మామిడి అరవింద్, సహాయ కార్యదర్శిగా రణపంగా దుర్గయ్య, కోశాధికారిగా ఏసు రాజు, దుర్గయ్య, గౌరవ సలహాదారులుగా మామిడి శ్రీనివాస్, దాచేపల్లి భరత్ కమిటీ సభ్యులుగా మామిడి చంద్రం, గార్లపాటి వెంకట్‌రెడ్డి, కొన్నే అంజనేయులు, పాల్వాయి ప్రభాకర్, లోడంగి వెంకటేశ్వర్లు, సైదులు, వినోద్, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, కోటయ్య, అంజయ్య, వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో శివాలయం కమిటీ ఛైర్మన్ దాచేపల్లి సుధాకర్, గ్రామ పెద్దలు నల్లపు శ్రీనివాస్, గార్లపాటి మల్లారెడ్డి, జగన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రంగారెడ్డి, లక్ష్మినర్సయ్య, వెంకన్న, మణుదీప్, నరేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను ఆర్ధికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్05(మనం న్యూస్):** బీసీ కుటుంబాలను ఆర్ధికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని జాజిరెడ్డిగూడెం ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి మండల పరిషత్ కార్యాలయంలో లబ్దిదారులకు బీసీ బంధు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే క్రికెట్, వాలిబాల్ కిట్లును పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.